keratam.in www.digital.keratam.in

# కెరటం

డిజిటల్ విప్లవం

ఆదివారం 09, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## మాటలు చెప్పడంలో కేసీఆర్

# సిద్ధహస్తుడు!

- మీ కథేంది... మీ చరిత్రేంది... గూడెం సమ్మేళనంలో చెప్తా...
- మూడోసారి కూడా తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ కలలు కంటుంది
- ఆ కలలు కల్లలుగా మిగిలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయ్
- లీకేజీ వ్యవహారంలో ఉన్నదంతా మీ మంత్రులే
- మొక్కజొన్న రైతులకు నష్ట పరిహారం నేటికీ అందలేదు
- రైతులకు రూ.లక్ష రుణమాఫీ ఊసేలేదు
- బోనకల్, మధిర, ఎర్రుపాలెం క్యాంపు కార్యాలయాల ప్రారంభోత్సవంలో మాజీ ఎంపీ శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు

(ఖమ్మం/మధిర, ఏప్రిల్ 08-కెరటం న్యూస్) :

**మాయమాటలు చెప్పడంలో** సీఎం కేసీఆర్ సిద్ధహస్తుడని, మాటలతో గారడీ చేస్తూ, మభ్యపెడుతూ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన ఆయన మూడోసారి కూడా అధికారం చేపడతామనే భ్రమలో అనేక కలలు కంటున్నారని... ఆ కలలు కల్లాలుగా మిగిలిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న క్యాంపు కార్యాలయాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సీఎం కేసీఆర్ చేసిన అన్ని వ్యవహారాలను కొత్తగూడెంలో ఆదివారం జరిగే ఆత్మీయ సమ్మేళనంలో ప్రస్తావిస్తానన్నారు. ఆయన కథేంది.? చరిత్రేంది ? అనేది ఆధారాలతో సహా సభలో మాట్లాడుతానని తెలిపారు. మధిర నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ పర్యటించినప్పుడు పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులకు మిగతా 2లో..




## మోడీకి రాష్ట్రంలో పర్యటించే

# అర్హత లేదు

- బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి
- సహజ వనరులు, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టబెడుతున్న మోడీ
- సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణకు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు రాష్ట్ర విభజన చట్ట ప్రకారం దక్కాల్సిన హక్కులు, వాటాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరాకరిస్తుందని విమర్శించారు. శనివారం మోడీ తెలంగాణ పర్యటన నివసిస్తూ సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ సుందరయ్య భవన్ నుండి సరిత క్లీనిక్ వరకు జరిగింది. అనంతరం పార్టీ జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి వంటి సంస్థలను పూర్తిగా ప్రైవేటీకరించడాని పూనుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా సింగరేణిలో మిగతా 2లో..



ఇఫ్తార్ విందుకు హాజరైన

# మంత్రి పువ్వాడ

(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్):

ఖమ్మం నగరంలోని 11వ డివిజన్ లో గల మజీద్-ఎ-మహమ్మదీయ మసీదులో శ్రీ అభయ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ ఎమ్.ఎ. కరీమ్ అధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందులో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు.. ముస్లిం సోదరులకు ఖజ్జూరాలు, ఫ్రూట్స్ తినిపించి ఉపవాస విరమణ కార్యక్రమంలో మంత్రి పువ్వాడ అజయ్ మిగతా 2లో..

## ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన మహబూబ్ నగర్ రైతులు

- సాగు విధానం గురించి అడిగి తెలుసుకున్న రైతులు

4వ పేజీలో..





## మహాధర్నాలో

# బీఆర్ఎస్ శ్రేణులు

(కారేపల్లి, ఏప్రిల్ 08-కెరటం న్యూస్) :

బొగ్గు గనుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఈరోజు కొత్తగూడెంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వైరా శాసన సభ్యులు శ్రీ లావుడియా రాములు నాయక్ సింగరేణి మండల ఎంపీపీ మాలోత్ శకుంతల, మండల అధ్యక్షకార్యదర్శిలు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, సర్పంచ్ మిగతా 2లో..

## మాటలు చెప్పడంలో కేసీఆర్

# సిద్ధహస్తుడు!

(మొదటిపేజీ తరువాయి..)

ఎకరానికి రూ.10వేల పరిహారం ఇస్తానన్నారని తెలిపారు. పక్షం రోజులు గడుస్తున్నా నేటికి ఆ పరిహారం ఏ ఒక్క రైతు సోదరునికి అందలేదని విమర్శించారు. రైతులకు రూ. లక్ష రుణమాఫీ ఊసే లేదని ఎద్దేవా చేశారు. లీకేజీ వ్యవహారంలో ఉన్నదంతా బీఆర్ఎస్ పార్టీ మంత్రులేనని, సిట్ వారి చుట్టమేనని విమర్శించారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరగాలనే ఉద్దేశ్యంతోనే ఉమ్మడి జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో శీనన్న క్యాంపు కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పదవి ఉన్న నాడు విర్రవిగలేదని లేని నాడు కుంగిపోలేదని తెలిపారు. నాడు నేడు ఒకేలా ఉంటున్నానని పేర్కొన్నారు. ప్రజల ఆదరాభిమానాలే తనకు ముఖ్యమన్నారు. తనతో పాటు తన వెంట నడిచే నాయకులందరికీ ప్రజల ఆశీస్సులు కావాలని కోరారు.

**బైక్ ర్యాలీకి విశేష స్పందన..:** పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సం సందర్భంగా మధిర నియోజకవర్గంలో శీనన్న అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి విశేష స్పందన లభించింది. వందల సంఖ్యలో శీనన్న అభిమానులు బైక్ ర్యాలీలో పాల్గొని శీనన్నపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవానికి ముందు బోనకల్ మండలంలోని జానకీపురంలో అంబేద్కర్, బాబు జగజ్జీవనరాం విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## ఇఫ్తార్ విందుకు హాజరైన మంత్రి పువ్వాడ

(మొదటిపేజీ తరువాయి..)

గారూ పాల్గొని అనంతరం నమాజ్ ను ఆచరించి, దువాచేశారు.. ఈసందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు మాట్లాడుతూ. ఖమ్మం ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వెలసిల్లాలని, ఖమ్మం ప్రజలబాగు కోసమే తాను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నానని, ఉంటానని పేర్కొన్నారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో ఖమ్మం ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని అల్లాహ్ ను వేడుకోవడం జరిగిందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు తెలిపారు..అనంతరం డాక్టర్ %పీూ% కరీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్, కార్యక్రమంలో భాగంగా నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్ మరియు నిరుపేద ముస్లిం మహిళలకు చీరలను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పంపిణీ చేశారు.

## మహాధర్నాలో బీఆర్ఎస్ శ్రేణులు

(మొదటిపేజీ తరువాయి..)

బాణోత్ కుమార్, సొసైటీ డైరెక్టర్ లు మర్శకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ పాషా, మండల బీసీ సెల్ అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు, మండల మీడియా కన్వీనర్ రాంకిషోర్ నాయక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, యువజన నాయకులు అజ్మీర యుగేందర్, కల్తీ అరుణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు బాణోత్ వీరన్న చక్రం, వాంకుడొత్ సక్రు, కార్యాలయ ఇంచార్జి తొగరు శ్రీను పాల్గొన్నారు.







## మోడీకి రాష్ట్రంలో పర్యటించే

# అర్హత లేదు

(మొదటిపేజీ తరువాయి..)

మరోసారి బొగ్గు గనుల వేలానికి కేంద్ర నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలన్నీటిని ఒక్కొక్కటిగా ప్రైవేటు కార్పోరేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతున్నదని తెలిపారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన హార్టికల్చర్ విశ్వవిద్యాలయాలు ఎన్టిపిసి విద్యుత్ కేంద్రం, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వంటి విభజన చట్టంలో హామీల అమలు ఊసే ఎత్తటంలేదని లేదని విమర్శించారు. యుపిఏ హయాంలో మంజూరైన ఐటిఐఆర్ ను రద్దు చేసిందని తెలిపారు. కృష్ణా నది జలాల పంపిణీ పంచాయతీ పై రివర్ మేనేజ్మెంట్ బోర్డులు ఏర్పాటు చేసి రెండు నదులను తన పరిధిలోకి కేంద్రం లాక్ ఉందని పేర్కొన్నారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. దేశంలో లాభాలతో నడిచే బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, ఉక్కు, బొగ్గు, రైల్వే, విమానాశ్రయాలు, ఆయిల్ కంపెనీలు, నౌకాశ్రయాలు, రక్షణ రంగంతో సహా అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసే చట్టాల అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాలు రాసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ పర్యటన వ్యతిరేకించాలని అన్నారు. దేశంలోనే సహజ వనరులను, దేశ సంపదను అంబానీ లాంటి కార్పోరేట్ వ్యక్తులకు కట్టబెడుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలపై విపరీతమైన పన్నుల భారం మోపుతున్న నరేంద్ర మోడీ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కనీసం రెండు పూటల తిండితినడానికి కూడా నోచుకోకుండా, బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి నిత్యవసర వస్తువుల ధరలతో పాటు, అడ్డు అదుపు లేకుండా జిఎస్టి పేరుతో ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని, మరొకవైపు దేశం వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడమే కాకుండా, కార్పొరేట్ శక్తులు బ్యాంకు నుండి తీసుకున్న వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి మన ధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకొని వస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.సుబ్బారావు, జిల్లా కార్యదర్శివర్శవర్గలు కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కమిటి సభ్యులు మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, ఆర్.ప్రకాష్, ఖమ్మం టూటౌన్, త్రీ టౌన్, అర్బన్ మండల కార్యదర్శిలు బోడపట్ల సుదర్శన్, భూక్యా శ్రీనివాసరావు, బత్తిని ఉపేందర్, కార్పోరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావ్, నాయకులు మెరుగు రమణ, అమరావతి, తుశాకుల లింగయ్య, నర్రా రమేష్, బాగం అజిత, బండారు యాకయ్య, ఇమామ్, మాచర్ల గోపాల్, జిల్లా ఉపేందర్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టంను రద్దు చేస్తే వ్యవసాయ కార్మికులు ఉద్యమిస్తారు

### గోకినేపల్లి వెంకటేశ్వరరావు పిలుపు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అఖిలభారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏ ఐ పీ కె ఎం ఎస్ )ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం ఆర్ శివలింగంఅధ్యక్షతన శనివారం ఖమ్మంలో రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు గోకినేపల్లి వెంకటేశ్వరరావు ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ,మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్నిరద్దుచేయాలని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ఈచట్టాన్ని రద్దుచేయాలని, ఎన్నో ఎత్తుగడలు వేస్తూ,కుట్రలు చేస్తుందని, నిరుపేదలైనదళితులు, గిరిజనులు,వెనుకబడిన తరగతులు, పేదలకోసం 2005 ఆగష్టు 25న చట్టం చేయబడింది. నిరుపేదలైన గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి హామీ కల్పించి,అమలుచేయాలనీ ఈనెల నుండి గ్రామాల్లో సర్వేలు చేయాలని,26 నుండి మండల కేంద్రాల్లో వినతి పత్రాలు ఎంపీడీవోకి



ఇవ్వాలని, ఖమ్మం జిల్లా కలెక్టర్లకు 29-4-2023 వినతి పత్రాలు అందజేయాలని, జిల్లా కమిటీ తీర్మానించింది ఈసమావేశంలోసంఘం జిల్లా కార్యదర్శి బందెల వెంకయ్య, జిల్లా నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, రెంటాల యాదగిరి,ఆవుల మంగతాయి, లాజరు,ఎస్ కె జానీ, వీర్ల వెంకట అప్పారావు, కూరాకుల నర్సయ్య, చల్లా రాజు, కంకణాల అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధి, యువజనులను మోసం చేసిన మోదీ

### ఉద్యోగాలు,విద్యాసంస్థలు కేటాయించని మోదీకి తెలంగాణలో పర్యటించే హక్కు లేదు.

### ఎస్ఎఫ్ఐ -డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గో బ్యాక్ మోదీ అంటూ నల్ల బెలూన్లతో నిరసన, ప్రదర్శన



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి రావాల్సిన విద్యాసంస్థలు ,ఇస్తానన్న 2 కోట్లు ఉద్యోగాలు భర్తీ చేయకుండా తెలంగాణ విద్యార్థి, యువజనులను మోసం చేసిన మోదీ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదని ఎస్ఎఫ్ఐ - డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గో బ్యాక్ మోదీ అంటూ మోదీ పర్యటనను నిరసనగా నల్లబెలూన్లు ఏగరవేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు అశోక్ రెడ్డి, ఎం.డి.జావేద్ అధ్యక్షతన జరిగిన సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ లు మాట్లడారు. వారు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్యం సాధించిన తర్వాత ఎన్నడు లేని విధంగా నిరుద్యోగ రేటు పెరిగింది. సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారని వారన్నారు.ఉద్యోగాలు సంగతి ఎందో మోదీ మాట్లడాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రనికి రావాల్సిన విభజన హామీలను తుంగలో తొక్కి తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. ఈ 8 యేండ్ల కాలంలో ఒక్క ఉన్నత విద్యాసంస్థ



కూడా తెలంగాణకు కేటాయించలేదని వారు అన్నారు. జిల్లాకో నవోదయ విద్యాలయం, నర్సింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలు కేటాయించాల్సిన ఈ విద్యాసంస్థలను కేటాయించలేదు. ఐఐటీలు, ఐఐఎం, గిరిజన,హార్టీకల్చర్ యూనివర్శిటీలు,ఏర్పాటు చేయలేదు. తెలంగాణ విద్యార్థి,నిరుద్యోగులకు ఉద్యోగాలను సృష్టించే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఉసే లేదు. ఈ హామీలు అమలు చేయకుండా టూరిస్ట్ లాగా వచ్చి వెళ్తున్న ప్రధాని తెలంగాణపై చిన్న చూస్తున్నారని అందుకే తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే హక్కు మోదీకి లేదని చెప్పారు. నూతన జాతీయ విద్యావిధానం పేరుతో విద్యారంగాన్ని ధ్వంసం చేయడం, చరిత్ర పాఠాలు నుండి విప్లవకారులు,జాతీయోద్యమ వీరుల చరిత్రను మార్పుచేస్తున్నారని,అన్నారు. యూనివర్శిటీలకు నిధులు తగ్గించి దళిత, ఆదివాసీ, గిరిజన, బిసి విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్స్ ఇవ్వడం లేదు. మైనారిటీ విద్యార్థుల స్కాలర్ షిప్స్ రద్దు చేశారు. ఈ అంశాల పట్ల బిజెపి, మోదీ సమాధానం చెప్పాలన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు 10 వ తరగతి పేపర్ బయటకు తీసుకుని వచ్చిన దానిపై విద్యార్థుల భవిష్యత్ నష్టం చేసిన అంశంపై ప్రధాని మాట్లడాలని వారు డిమాండ్ చేశారు. ఈ అంశాలపై నోరు విప్పకుండా తెలంగాణ వచ్చి ఎం మాట్లడతారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష్య, కార్యదర్శులు లెనిన్ గువేరా, కె.అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు హాస్మీబాబు డివైఎఫ్ఐ మాజీ నాయకులు కోమ్ము విజయ్, పవన్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరేందర్, శ్రీమాన్, స్టాలిన్ ,కిరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## గురమ్మ తల్లి కు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే ను ఘన స్వాగతం పలికిన ఆలయ సిబ్బంది, పూజారులు

### ఎమ్మెల్యే కు సన్మానించిన ఆలయ చైర్మన్ పుట్ట నాగేశ్వరావు

**కారేపల్లి ఏప్రిల్ 08 (కెరటం న్యూస్):**

కారేపల్లి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న చారిత్రాత్మకమైన గురమ్మ తల్లి జాతర అట్టహాసంగా ప్రారంభమైంది. శనివారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురమ్మ తల్లిని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి జాతర కు విచ్చేసిన ఎమ్మెల్యే ను ఆలయ సిబ్బంది, పూజారులు ఘన స్వాగతం పలికారు. పూజల అనంతరం ఎమ్మెల్యేను ఆలయ చైర్మన్ పుట్ట నాగేశ్వరావు శాలువాతో సన్మానించారు. ఈ



కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సంత దేవస్థానం చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మండల అధ్యక్షుడు పెద్ద బోయిన ఉమా శంకర్, నాయకులు అజ్మీర వీరన్న, నరేష్ నాయక్, రఘు, కోటి, కుమార్, వీరన్న (చక్రం) తదితరులు పాల్గొన్నారు..



## రన్ ఫర్ జీసస్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించిన నగర మేయర్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రన్ ఫర్ జీసస్ ర్యాలీ ఎన్టీఆర్ సర్కిల్ వద్ద క్రైస్తవులు గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ సంధర్భంగా ర్యాలీ నిర్వహించారు . ర్యాలీ కన్వీనర్ పాస్టర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమము నిర్వహించగా ముఖ్య అతిథిలు గా శ్రీమతి మేయర్ పునుకొల్లు నీరజ , సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ , టిఆర్ఎస్ నాయకులు పల్లా రాజశేఖర్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభోత్సవం చేయగా ఈ కార్యక్రమములో ఖమ్మం పట్టణము మరియు అన్ని మండలాల నుండి పాస్టర్స్ మరియు క్రైస్తవ సోదరీ సోదరీమణులు వందలాది సంఖ్యలో పాల్గొనీ యేసు నిజమైన దేవుడని ప్రకటించారు . ఈ కార్యక్రమమునకు ఖమ్మం పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దలు మహాసేన జిల్లా అధ్యక్షులు మందా సంజీవరావు , వేముల సత్యం , జేకార్యా హనుమంతరావు , పాల్ సంజీవరావు , మంద తిమోతి , నేలాల బాలస్వామి , బి ,రమేష్ పాల్ , శామ్యేలు , విజయ రాజు , టీ . మధుసూదన్ , రవీందర్ , జగన్ , ఇమ్మానియేల్ , ఎలీషా , జీవ రత్నం , బి పాల్ , యేసు రత్నం , ఐజెక్, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు .

## యస్.యస్.సి స్పాట్ పైకం చెల్లించాలి...టీఎస్ యుటిఎఫ్

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

గత సంవత్సరం యస్.యస్.సి స్పాట్ లో (పదవ తరగతి పరీక్షల మూల్యాంకన విధుల్లో ) పాల్గొన్న ఇంగ్లీష్ ,గణిత ఉపాధ్యాయులకు నేటి వరకు పైకం చెల్లించలేదని వెంటనే చెల్లించాలని టియస్ యుటియఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. మరలా టెన్త్ స్పాట్ వస్తున్నప్పటికీ పైకం చెల్లించక పోవటం సరికాదని, ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారని, మూల్యాంకన విధులు నిర్వహించుటకు ఉపాధ్యాయులు ఆసక్తి చూపడం లేదని కావున ఉపాధ్యాయుల అసంతృప్తిని అర్థం చేసుకుని ప్రభుత్వం వెంటనే పైకం చెల్లించాలని ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీవీ నాగమల్లేశ్వరరావు, పారుపల్లి.నాగేశ్వరావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## నేటి నుంచి ఖమ్మం జిల్లాలో ఎంపీ నామ పర్యటన

### ఖమ్మం త్రీ టౌన్, నేలకొండపల్లి ఆత్మీయ సమావేశాలకు నామ హాజరు

**ఖమ్మం, ఏప్రిల్ 8, కెరటం న్యూస్**



బిఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు ,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరావు ఈనెల 9వ తేదీ నుంచి ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తారు. ఈ సందర్భంగాపలు నియోజక వర్గాల్లో జరిగే పార్టీ ఆత్మీయ సమావేశాల్లో నామ పాల్గొంటారని ఖమ్మం లోని ఎంపీ క్యాంప్ కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆదివారం నేలకొండపల్లి, ఖమ్మంలో జరిగే పార్టీ ఆత్మీయ సమావేశాల్లో నామ పాల్గొంటారు. అనంతరం కొత్తగూడెంలో పర్యటించి పలు కుటుంబాలను పరా మర్శిస్తారని ఎంపీ క్యాంప్ కార్యాలయం తెలిపింది . ఈ కార్యక్రమాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు,అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది

# మైనారిటీ సంక్షేమానికి పెద్దపీటవేసిన కేసీఆర్

### పేద ముస్లింలకు తోఫా పంపిణీ... తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యం... మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్...

**కారేపల్లి, ఏప్రిల్ 08 (కెరటం న్యూస్):**



తెలంగాణలోని అన్ని వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష్యంగా పని చేస్తుందని, రాష్ట్రంలో మత సామరస్యానికి ప్రతీకగా బిఆర్ఎస్ ప్రభుత్వం పండగలకు ప్రాధాన్యమిస్తూ ఆయా వర్గాల ప్రజలకు పంపిణీ చేయడం జరుగుతుందని వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మసీదు పక్కన పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నిరుపేద ముస్లింలకు మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్ కె గౌస్ఉద్దీన్ తో కలిసి రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. మసీదు కమిటీ అధ్యక్షుడు ఎస్కే గౌసుద్దీన్ తన సొంత ఖర్చులతో కారేపల్లి గ్రామానికి చెందిన నూట పది మందికి రంజాన్ (తోపా) కానుకలను మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ మాట్లాడుతూ.. తెలంగాణలో తెరాస ప్రభుత్వం హిందువులకు బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ, క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్లకు , ముస్లింలకు రంజాన్ పండుగను పురస్కరించుకుని పేద ప్రజానీకానికి రంజాన్ కానుక అందించడం జరుగుతుందని అన్నారు. అన్ని వర్గాలకు ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకగా నిలిపె లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పండగలు అనేవి సంతోషంగా సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని అన్నారు. అయితే పండుగల వేళ నిరుపేద ప్రజానీకం నూతన వస్త్రాలు తెచ్చుకునే పరిస్థితి లేకపోవడం గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయా వర్గాల ప్రజలకు పండగ వేళ బట్టల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ప్రార్ధనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు సూచించారు. ఈ పవిత్ర రంజాన్ పండుగను సోదరభావంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోత్ జగన్ నాయక్, మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్, మాజీ రైతు బంధు కమిటీ కన్వీనర్ హనుమకొండ రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు జడల వెంకటేశ్వర్లు, జవ్వాజి శ్రీను, అబ్దుల్ మియా, యాకూబ్ పాషా, వార్డు మెంబర్లు గంగరబోయిన సత్యం, బట్టు సుజాత, గంగర బోయిన మురళి పాల్గొన్నారు..

# అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి అందచేసిన జడ్పీటీసీ తెల్లం సీతమ్మ

**కెరటం న్యూస్ ఏప్రిల్ 8 దుమ్ముగూడెం :**



దుమ్ముగూడెం మండలపరిది డీ. కొత్తగూడెం గ్రామంలో గత మూడు రోజుల క్రితం అగ్ని ప్రమాదం జరిగి నాలుగు ఆదివాసీ గిరిజనుల గడ్డిల్లు దగ్ధం అయి ఆ కుటుంబాలు నిరాశ్రాయలు అయిన విషయం తెలుసుకుని బాధిత కుటుంబాలకు ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం పట్టణంలో ప్రముఖ వైద్యులు డా తెల్లం. వెంకట్రావు ల ఆర్థిక సహాయం తో బాధిత కుటుంబం లకు నిత్యావసర సరుకులు వంట సామాగ్రి ని దుమ్ముగూడెం జడ్పిటిసి తెల్లం సీతమ్మ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు పొంగులేటి.శ్రీనివాస్ రెడ్డి భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ప్రముఖ వైద్యులు డా తెల్లం. వెంకట్రావు లు అండగా ఉంటారని బాధితులకు భరోసా ఇచ్చారు ఈ కార్యాక్రమం లో ఎంపీటీసీలు సోడి. తిరుపతి రావు, మడకం. రామారావు, మద్ది వనిజ, రైతు బందు సమితి అధ్యక్షులు బత్తుల. శోభన్ బాబు, నాయకులు పూజారి సూర్యచంద్ర రావు,మద్ధి. రాము,సొసైటీ డైరెక్టర్ పిసోడి. వెంకటేష్,తోట. రమేష్, శ్రీధర్, నూపా. సీత్తయ్య, కొమ్ము. రంజిత్,అర్జున్, కొండబాబు, నరేంద్ర, కారం. పూణేశ్వరావు,శ్రీనివాస చారీ,,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ తోటలను పరిశీలించిన మహబూబ్ నగర్ జిల్లా రైతులు

**కెరటం న్యూస్ ఏప్రిల్ 8 దుమ్ముగూడెం :**



దుమ్ముగూడెం మండల పరిధి చిన్న బండి రేవు గ్రామంలో రైతు సాగి శ్రీనివాస్ రాజు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను మహబూబ్నగర్ జిల్లా కోయలగూడెం గ్రామానికి చెందిన 35 మంది రైతులు శనివారం క్షేత్ర పరిశీలన చేశారు ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేస్తున్న రైతు సాగి శ్రీనివాస రాజుని ఆయిల్ ఫామ్ సాగు విధానాన్ని గురించి అడిగి తెలుసుకున్నారు సదరు రైతు ఈ పంటకు సంబంధించి యజమా న్య పద్ధతులను ఆయిల్ ఫామ్ సాగులో తన అనుభవాలను వివరించారు రైతులతోపాటు క్షేత్రా స్థాయి పరిశీలనలో పాల్గొన్న ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ టి సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరం గాను పినపాక ,అశ్వాపురం దుమ్ముగూడెం ,చర్ల మండలంలో సుమారు 450 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగులోకి వచ్చిందని తెలిపారు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వెయ్యి ఎకరాలకు లక్ష్యంగా పెట్టుకొన్నట్లు ఈ లక్ష్యాన్ని సాధించుటకు క్షేత్ర సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు ఆయిల్ పామ్ తోటలను సాగు చేసే రైతులకు ఉద్యాన శాఖ ద్వారా అంతర్ పంటల గాను ఎకరానికి రూ 4200 లు నాలుగు సంవత్సరాల వరకు ఉద్యాన శాఖ నుండి నేరుగా రైతు ఖాతాలో జమ అవుతాయని ఆయిల్ ఫామ్ గెలలు దిగుబడి 3 సంవత్సరాలు నుండి ప్రారంభం అవుతాయని ఇవి సంవత్సరంలోపు నాలుగు నుండి ఐదు టన్నుల వరకు దిగుబడి వస్తుంది 6 సంవత్సరాల నుండి 8 వరకు 8 టన్నుల దిగుబడి వస్తుంది ఆపై వయసు గల తోట 10 నుండి 12 టన్నుల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు పామాయిల్ గెలలు రైతులు అమ్ముకునేందుకు వీలుగా ఎఫ్ ఎఫ్ బి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని నేరుగా ఫ్యాక్టరీకి రైతులు తరలిస్తే రవాణా చార్జీలు చెల్లిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డివిజనల్ మేనేజర్ ఏ బాలకృష్ణ ఫీల్డ్ ఆఫీసర్ ఫణి, రాజేష్ రెడ్డి రైతులు పాల్గొన్నారు

## పర్ణశాల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న అమరావతి జడ్జి సునీత

**కెరటం న్యూస్ ఏప్రిల్ 8 దుమ్ముగూడెం :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అమరావతి జడ్జి సునీత తన కుటుంబ సభ్యులతో శనివారం పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతారామ లక్ష్మణులను దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అధికారులు పూజారులు ఆమెకు సాదరంగా స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కుటీరం పరిసర ప్రాంతాలను సందర్శించిన వారు రామాయణ చరిత్రలో వనవాస ఘట్టాల కోసం ఆలయ అధికారులు అడిగి తెలుసుకున్నారు అనంతరం సీతమ్మ వారి నార చీరల గుర్తుల ప్రాంతాన్ని సందర్శించి ఆ ప్రాంతం తిలకించారు ఆమె రాక సందర్భంగా స్థానిక దిమ్మగూడెం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు

## బాధిత కుటుంబానికి బియ్యం వితరణ

### జీవన్ లాల్ ఆదేశాలతో బియ్యం అందించిన బిఆర్ఎస్ నేత వీరన్న

**కారేపల్లి, ఏప్రిల్ 08 (కెరటం న్యూస్):**



కారేపల్లి మండల పరిధిలోని సీతారాంపురం గ్రామపంచాయతీలో ఉన్న శాంతినగర్ గ్రామానికి చెందిన ఉండం రాకేష్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందారు. మృతుడి కుటుంబానికి వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ తనయుడు ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ ఆదేశాల మేరకు మండల బిఆర్ఎస్ నాయకుడు అజ్మీర వీరన్న మృతుడు రాకేష్ దశదినకర్మకు బియ్యం వితరణ చేశారు. అదేవిధంగా మృతుడి కుటుంబ సభ్యులకు పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అజ్మీర వీరన్న తో పాటు,మార్కెట్ కమిటీ సభ్యులు వాంకుడొత్ నరేష్ నాయక్,నర్సింహ రావు,సాయి తేజ తదితరులు పాల్గొన్నారు..

## వామపక్షాల సభను జయప్రదం చేయండి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

నేడు హైదరాబాద్లో జరిగే వామపక్షాల సంయుక్త సభను జయప్రదం చేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వామపక్ష ఐక్యతను మరింత పటిష్ట పరిచేందుకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సభకు సిపిఐ, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శులు డి. రాజా, సీతారాం ఏచూరి, కార్యదర్శులు కె.నారాయణ, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు పాల్గొంటారని వారు తెలిపారు.

## అగ్నిప్రమాద భాదితులకు వనవాసి కళ్యాణ్ పరిషత్ సేవ సంస్థ అద్వర్యంలో దుప్పట్లు పంపిణీ

కెరటం న్యూస్ ఏప్రిల్ 8 దుమ్ముగూడెం



మండల పరిది డి కొత్తగూడెం ఇటీవల అగ్నిప్రమాదం లో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు శనివారం వనవాసి కళ్యాణ పరిష. త్ సేవా సంవస్థ. ఆధ్వర్యంలో ఎంపిటిసి సోడి తిరుపతి రావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేసారు వనవాసి కళ్యాణ పరిషత్ సేవా సంస్థ ఆపదలో ఉన్న బాధితులకు అప్పన్న హస్తం అందించడంలో ఎప్పుడు ముందుంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్తు సేవా సంస్థ సభ్యులు రాజేష్ , శోభన్ బాబు,శేఖర్,కారం శేఖర్, నర్సింహారావు, గ్రామస్థులు పాల్గొన్నారు


## ఖమ్మం రూరల్ మండలంలో తమ్మినేని

# సుడిగాలి పర్యటన



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

ఖమ్మం రూరల్ మండలంలో సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం శనివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని అరేంపుల గ్రామానికి చెందిన చుంచు నారాయణను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పెద్దతండా పంచాయతీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్ లో పర్యటన చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు సమస్యలు పరిష్కరించమని తమ్మినేనికి వినతిపత్రం అందజేశారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి త్వరలోనే పరిష్కరిస్తానని హామీ నిచ్చారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎస్.కె.లతిబీ (70) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందింది. లతీబ్ బీ మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మృతురాలి కుటుంబానికి తమ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు సుదర్శన్ రెడ్డి, పి.మోహన్ రావు, నందిగామ కృష్ణ, తోట పెద్ద వెంకటరెడ్డి, వై.ప్రసాద్ రావు,పద్మ, ప్రసాద్, సాయి, యార్లగడ్డ కృష్ణారావు, వెల్ది ప్రభాకర్, అంబటి వెంకటేశ్వర్లు, దండ్యాల రవి, గాయత్రి, రావెళ్ల శ్రీనివాస్, సైదులు, అంజి, మేదరమెట్ల వెంకటేశ్వర్లు, సురేశ్, మురళి పాల్గొన్నారు..



## డా.వీరేశ్వర్‌కు

# కన్నీటి వీడ్కోలు





**ఖమ్మం, కెరటం న్యూస్**

ప్రముఖ మానసిక వైద్యనిపుణులు, సంకల్ప గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత డా.బండ్ల వీరేశ్వర్‌కు బంధువులు, ఆత్మీయులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అశ్రునయనాల నడుమ శనివారం అంతిమ వీడ్కోలు పలికారు. తొలుత గురువారం రాత్రి హైదరాబాద్‌నుండి ఖమ్మంలోని సంకల్ప హాస్పిటల్‌కు తీసుకొచ్చిన అనంతరం శనివారం డా.వీరేశ్వర్ పార్ధీవ దేహాన్ని ఒక ప్రత్యేక వాహనంలో వారి స్వగ్రామం మిర్యాలగూడెం మండలం గోగువారి గూడెం తరలించారు. అక్కడ ఆయన కుటుంబ స్వగ్రామంలో అంతిమయాత్ర నిర్వహించిన సందర్భంగా పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.





## బాణాపురంలో

# ఘనంగా ఈస్టర్





ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, బాణాపురం గ్రామంలో ఈస్టర్ పండుగను ఆర్‌సీఎం చర్చిలో రెవరెండ్ ఫాదర్ టి.శౌరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది, ఈ సందర్భంగా ఫాదర్ టి.శౌరి మాట్లాడుతూ యేసుక్రీస్తు తాను ముందుగా చెప్పినట్టుగానే సమాధిలోనుండి మరణాన్ని జయించి సజీవునిగా లేచారని అన్నారు. సమస్త మానవుల పాపపరిహారం కోసం శిలువలో బలియాగమై మరణపు ముల్లును విరిచారని గుర్తుచేశారు. సమాధినుండి లేచిన రోజును ఈస్టర్ అంటారని (యేసుక్రీస్తు పునరుత్తాన) పండుగగా ప్రపంచ మంతా మానవులు జరుపుకుంటారని అన్నారు. **మెట్టి రమేష్, కెరటం న్యూస్ ప్రతినిధి**